www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 01, ఆగస్టు 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 289 | పేజీలు: 08 | వెల: 5/-






శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్.

## చిరుతలున్నాయి..జాగ్రత్త

- సమాచారం ఇవ్వండి చాలు
- విషం పెట్టి చంపితే కేసు పెడతాం
- ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ సువర్ణ



హైదరాబాద్,జులై 31 (వార్త వేదిక సూర్య): పులి కంటే చిరుతపులి తెలివైంది. చిరుత ORR రెండు సార్లు దాటింది. ఇప్పటి వరకు ఎవరిపైనా దాడి చేయలేదు. ఆ తర్వాత అది ఫారెస్ట్ లోకి వెళ్ళింది. నగరంలో చుట్టూ పక్కల అటవీ ప్రాంతం అంతరించింది. అడవిలో సరైన ఆహారం దొరక్కపోతే బయటకి వస్తాయి. జంతువులు, మానవులపై ఎక్కువ దాడి చేసే అవకాశం ఉంది. ఈ రోజు చిక్కిన చిరుత మగ, 5నుండి 6 సంవత్సరాల వయస్సు ఉంటుంది. ఈ ఒక్క చిరుతకే ఇంత సమయం పట్టింది. రాష్ట్రంలో ఇంకా తిరుగుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మూడు వారాల తర్వాత ఈరోజు మంచిరేవుల లో చిరుత చిక్కింది. క్రూర మృగాల దాడిలో మనుషులు చనిపోతే పది లక్షల ఎక్స్ గ్రెషియా ప్రకటిస్తున్నాం

మిగతా 2లో..



## ముఖ్యమంత్రి మాటకు విలువ ఉందా? లేదా?

- సీఎం ఎకరానికి 20 లక్షలు ఇస్తామంటే... రూ.14 లక్షలే ఇస్తామని అనడానికి అధికారికి ఎంత దమ్ముండాలి?
- ఇద్దరు కాంట్రాక్టర్లకు ముందే రూ.600 కోట్ల చొప్పున అడ్వాన్స్
- అడ్వాన్స్ ఇచ్చి ఏడాదిన్నర పూర్తయినా ఇంకా పనులు మొదలుకాలేదు
- కొడంగల్ ప్రాజెక్టు వల్ల మెజారిటీ ప్రజలకు నష్టం
- కానుకుర్తి గ్రామంలో కొడంగల్ నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూనిర్వాసితులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- తమ సమస్యలను ఎమ్మెల్సీ కవితకు వివరించిన భూనిర్వాసితులు
- భూనిర్వాసితుల డిమాండ్లకు మద్దతిచ్చిన ఎమ్మెల్సీ కవిత

కానుకుర్తి, జులై 31 (వార్త వేదిక సూర్య): పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును రేవంత్ రెడ్డి పూర్తిగా పక్కన పెట్టారు. కేసీఆర్ దిగిపోయే నాటికి 95 శాతం ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి.ఏనుగెల్లింది తోకచిక్కిందన్నట్లు పరిస్థితి తయారైంది. పాలమూరు బిడ్డ అని చెప్పే సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్టును విస్మరిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్ యే గుర్తుకొస్తారన్న ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనులు పక్కన బెట్టారు. పాలమూరు రంగారెడ్డిలో భాగంగా కరివేన ప్యాకేజీని రద్దు చేసి, కొత్తగా కొడంగల్ లిఫ్ ఇరిగేషన్

మిగతా 2లో..

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను 3 నెలల్లోపు తేల్చాల్సిందే

- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన సీజేఐ
- స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలి
- హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది
- 'ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డైడ్' ప్రజాస్వామ్యానికి మంచిది కాదు
- ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ సంచలన తీర్పు



న్యూఢిల్లీ, జులై 31 (వార్త వేదిక సూర్య): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం, వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది.స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. 'పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలి. ఏ ఎమ్మెల్యే అయినా స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది.

దాన్ని అరికట్టకపోతే, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉంది. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్, దేవేంద్ర నాథ్ మున్షి లాగా అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227లకు

మిగతా 2లో..




## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ



హైదరాబాద్,జులై31(వార్త వేదిక సూర్య): ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు

మిగతా 2లో..



## మా ప్రతి అడుగు ప్రజల కోసమే

- యూఎస్ కాన్సులేట్ సందర్శకులకు తప్పనున్న తిప్పలు
- రూ.1.5 కోట్లతో 'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా'
- లాంఛనంగా ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్,జులై 31 (వార్త వేదిక సూర్య): మా ప్రభుత్వం వేసే ప్రతి అడుగు తెలంగాణ ప్రజల కోసమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయ ప్రాంగణంలో రూ. 1.5

మిగతా 2లో..

## రోహింగ్యాలు చొరబాటుదారులా.. శరణార్థులా?

- కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ,జులై31(వార్త వేదిక సూర్య): రోహింగ్యాల విషయమై కేంద్రాన్ని సుప్రీం కోర్టు ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. రోహింగ్యాలను శరణార్థులుగా ప్రకటించేందుకు అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీం కోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులా.. శరణార్థులా

మిగతా 2లో..

## సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం

- సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రూపకల్పన
- క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



వనపర్తి,జులై31 (వార్త వేదిక సూర్య): సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం 2025 ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్‌ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగం సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగు తోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటం ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు

మిగతా 2లో..

## ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో వైద్య పరికరాలు, సౌకర్యాలు కల్పిస్తాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ,జులై 31 (వార్త వేదిక సూర్య): ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే రూపొందించి సమర్పించాల్సిందిగా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



గురువారం మంత్రి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అభివృద్ధిపరిచిన

మిగతా 2లో..



## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

- ప్రభుత్వానికి నోటీసులు జారీ

హైదరాబాద్,జులై31(వార్త వేదిక సూర్య): సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ

మిగతా 2లో..

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

- 15 నెలల పాటు విచారించిన కమిషన్
- కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరలు విచారణ
- 115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్

హైదరాబాద్,జులై31(వార్త వేదిక సూర్య): కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల

మిగతా 2లో..



## రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా..!

- విభజన చట్టం ప్రకారం కాజీపేట రైల్వే కోచ్
- ఎపికి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు




హైదరాబాద్,జులై31(వార్త వేదిక సూర్య): సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్దకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు బదులిచ్చింది.

మిగతా 2లో..

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో వైద్య పరికరాలు, సౌకర్యాలు కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

దయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక దయాలసిస్ కేంద్రానికి వచ్చిన నూతన వైద్య పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్‌లో ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో భాగంగా పోస్టుల భర్తీతో పాటు, ఎన్ఐసి, పిఐసి, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలలో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ ఇతర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఇందుకు కావలసిన సౌకర్యాలు,వైద్య పరికారాలపై స్పష్టంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లికి,బిడ్డకు పనికి వచ్చేలా ఎం సి హెచ్ కిట్లను అందించేందుకు అన్ని వస్తువులతో కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఫిజీషియన్, సర్జన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. ఆస్పత్రికి అవసరమైన ఇతర మౌలిక వసతులు, భవనాలు, సివిల్ పనులు,పోస్టులకు సైతం ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణ కుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి ,ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఈ సమక్షా సమావేశానికి హాజరయ్యారు.

## రైల్వేలపై సమాచారహక్కు

# చట్టం కింద ఆరా..!

(మొదటి పేజీ తరువాయి)

దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు. షెడ్యూల్‌లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు. భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్ లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగల సామర్థం గల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ఎ÷--లాన్ చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మంజూరై రైల్ వికాస్ నిగమన్ లిమిటెడ్ కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎర్రుపాలెంనంబూరు వయా అమరావతి అనే 56.53 కిలో మీటర్ల కొత్త లైన్ మంజూరు చేయబడింది.

# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు.ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హైరిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

# రోహింగ్యాలు చొరబాటుదారులా.. శరణార్థులా?

(మొదటి పేజీ తరువాయి)

తేల్చాలని ఆదేశించింది. ఒకవేళ రోహింగ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా? అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే, వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని పిటిషనర్ల తరపున న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని పేర్కొంది. కాగా, రోహింగ్యాలు దేశంలో 12 రాష్ట్రాల్లో నివసిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ, ఢిల్లీ, యూపీ, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో అధికంగా, మరికొన్ని రాష్ట్రాల్లో తక్కువగా రోహింగ్యాలు ఉన్నట్టు సమాచారం.

# చిరుతలున్నాయి..జాగత్త

(మొదటి పేజీ తరువాయి)

కానీ విషం పెట్టీ వీటిని చంపొద్దు. చంపితే అటవీ చట్టం కేసులు నమోదు అవుతాయి. టోల్ ఫ్రీ 040 23231772 కి కాల్ చేసి మాకు సమాచారం ఇవ్వండి.

### పులుల సంతానం పెరగలేదు: ఫారెస్ట్ సీనియర్ ఆఫీసర్ శంకరన్

చిరుత పులుల సంచారం పెరుగుతుంది. పులుల సంతానం పెరగలేదు. మహారాష్ట్ర నుంచి ఎక్కువగా వస్తున్నాయి. మహబూబ్ నగర్ లో రెండు చోట్ల చిరుత పులులు సంచరిస్తూన్నాయి. మనుషుల మీద దాడులు చేస్తున్నాయి. చిలుకూరు ప్రాంతంలో ఉన్న చిరుతను పట్టుకున్నాం. గతంలో ఒక చిరుతను పట్టుకోవాలంటే మూడు నెలలు పట్టింది చిలుకూరులో ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా సునాయసంగా చిరుతను పట్టుకున్నం. వాకర్స్ కూడా సహకరించారు.

# నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

### ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్

హైదరాబాద్,జూలై31(వార్త వేదిక సూర్య): తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోదముద్ర వేశారు.

# ముఖ్యమంత్రి మాటకు విలువ ఉందా? లేదా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టును చేపడుతున్నారు. దాంతో కొడంగల్, నారాయణపేటలో 1.8 లక్షల ఎకరాల ఆయకట్టు నుంచి లక్ష ఎకరాలకు తగ్గింది.

వాస్తవానికి కొడంగల్ ప్రాజెక్టుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీళ్లు తీసుకోవాల్సింది. భూత్ పూర్ లింక్ కు ముడిపెట్టారు. బీమా ప్రాజెక్టు నుంచి నీళ్లు తీసుకుంటే మక్తల్ ప్రాంతానికి నీళ్లు రాని పరిస్థితి ఏర్పడుతుంది. కొడంగల్ ప్రాజెక్టు వల్ల మెజారిటీ ప్రజలకు నష్టం జరుగుతున్నది తప్ప లాభం జరగడం లేదు. రూ 2900 కోట్లతో ప్రాజెక్టు నిర్మిస్తామని ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఒక స్పూన్ మట్టి కూడా తీయకుండానే, పనులు మొదలుకాకుండానే ప్రాజెక్టు వ్యయం



రూ 4500 కోట్లకు పెరిగింది. అంచనా వ్యయం రూ 1500 ఎందుకు పెరిగింది ? ఎవరి కోసం పెరిగింది ? ఆ పెరిగిన రూ 1500 కోట్లు పెద్ద వాళ్ల చేతికి వెళ్తున్నాయి. తట్ట మట్టి తీయకున్నా ఇద్దరు కాంట్రాక్టర్లకు ముందే రూ 600 కోట్ల చొప్పున అడ్వాన్స్ ఇచ్చారు. అడ్వాన్స్ ఇచ్చి ఏడాదిన్నర పూర్తయినా ఇంకా పనులు మొదలుకాలేదు. నిజంగా సీఎం పాలమూరు బిడ్డనే అయితే తక్షణమే పాలమూరు రంగారెడ్డి పథకాన్ని పూర్తి చేయాలి. భూనిర్వాసితులతో ప్రభుత్వం చర్చలు జరపాలి. భూమి విలువ ఎక్కువగా ఉన్నందున ఎకరానికి రూ 35 %% 40 లక్షలు పరిహారం చెల్లించాలి. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీలను నిర్మించడమే కాకుండా భూమి కోల్పోయే వారికి ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలి. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.

సీఎం మాట అంటే జీవో లాంటిది... కానీ సీఎం ఎకరానికి 20 లక్షలు ఇస్తామంటే... రూ 14 లక్షలే ఇస్తామని అనడానికి అధికారికి ఎంత దమ్ముండాలి. ముఖ్యమంత్రి ఒక మాట... అధికారి ఒక మాట ఎలా చెబుతారు ? ముఖ్యమంత్రి మాటకు విలువ ఉందా లేదా అన్నది ఆలోచించాలి. రైతు రుణమాఫీ 60 శాతం మందికి ఇంకా రానేలేదు

## మా ప్రతి అడుగు

# ప్రజల కోసమే

(మొదటి పేజీ తరువాయి)

కోట్లతో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ (టీజీఐఐసీ) అత్యాధునిక వసతులతో నిర్మించిన 'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్‌కు ప్రతిరోజూ 3వేల మందికి పైగా సందర్శకులు వస్తుంటారు. వేచి చూసేందుకు సరైన సౌకర్యాలు లేక ఇక్కడికొచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మా దృష్టికొచ్చింది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఎక్కడెక్కడె ఏం అవసరమో గుర్తించి... అందుకు అనుగుణంగా అత్యాధునిక వసతులతో కూడిన వెయింటింగ్ ఏరియాను అందుబాటులోకి తీసుకొచ్చాం.

కేవలం పారిశ్రామిక, సాంకేతిక రంగాలకే పరిమితం కాకుండా, ప్రజల రోజువారీ జీవితాల్లో మార్పు తెచ్చేందుకు మా ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు ఇది నిదర్శనం' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'తెలంగాణ అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఫార్మా, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఈవీ రంగాల్లో అమెరికా మన రాష్ట్రానికి అగ్రగామి వ్యాపార భాగస్వామి. మన ఐటీ ఎగుమతుల్లో 38 శాతం ఉత్తర అమెరికాకు జరుగుతున్నాయి. గూగుల్, అమెజాన్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలకు హైదరాబాద్ నిలయంగా ఉంది.

ఈ ఏడాది ఒక్క జనవరిలోనే అమెరికా కంపెనీలు మన రాష్ట్రంలో రూ.31,500 కోట్ల పెట్టుబడులను పెట్టాయి. ఫలితంగా 30వేల కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి' అని చెప్పారు. ఈ కొత్త వెయిటింగ్ ఏరియా ద్వారా అంతర్జాతీయ భాగస్వామ్యాలు కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)

పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది.

అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు వెంటనే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశించబడ్డాయి. ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా విధానం 2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అందజేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధా నంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ బాధ్యతలు మరింత విస్తరించ బోతున్నాయని వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించ డానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయ డానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు. ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను 3 నెలల్లోపు తేల్చాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయ నిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారు.' అని ధర్మాసనం తీర్పులో స్పష్టం చేసింది. స్పీకర్ అలా వ్యవహరిస్తూనే రాజ్యాంగ పరమైన రక్షణని పొందలేరు. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు, ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు.

కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని, పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ నోటీసు జారీ చేయడం దురదృష్టకరం. 'ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డైడ్' అన్న సూత్రం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు' అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దీనితో తెలంగాణ స్పీకర్ ఏం నిర్ణయం తీసుకుంటారన్న ఉత్కంఠ నెలకొంది. తాను న్యాయనిపుణులతో సంప్రదిస్తానని, ఈ అంశంపై ఈపాటికే నోటీసులు ఇచ్చినట్లు స్పీకర్ వెల్లడించారు.

## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్నికైన ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించ కూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన.

అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల

# రాష్ట్రానికే ఆదర్శం కావాలి

**200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నల్గొండ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఆగస్టు 4 న భూమి పూజ**

**అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ,జులై 31 (వార్త వేదిక సూర్య): జిల్లా కేంద్రంలోని జివి గూడెం వద్ద 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ఈ నెల 4 న భూమి పూజ నిర్వహించనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ రెసిడెన్షియల్ పాఠశాలను రాష్ట్రానికే ఆదర్శంగా ఉండేలా నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. గురువారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నమూనా,నిర్మాణ పనుల పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సమీక్షించారు. 5 లక్షల 58 వేల అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పాఠశాలలో 9 వసతి గృహాలు, సిబ్బంది క్వార్టర్స్, 3000 మందికి ఒకేసారి భోజనాన్ని వండేలా వంటగది, 1280 మంది ఒకేసారి భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్ వంటి వాటితో నిర్మాణాన్ని చేపట్టనున్నారు.

వాలీబాల్, సెటిల్, ఫుట్బాల్ తదితర కోర్టుల నిర్మాణంతో పాటు, ఓపెన్ఎయిర్ థియేటర్, ల్యాబులు, లైబ్రరీ స్టాఫ్ రూములు, క్వార్టర్స్ ను నిర్మించనున్నారు. ఈ విషయాలన్నింటినీ టిజిఈడబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర మంత్రికి ,జిల్లా కలెక్టర్‌కు వివరించారు. 22 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో ,హంగులతో కూడుకొని ఉండాలని మంత్రి తెలిపారు. 4వ తేదీన నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాల



మొత్తానికి విద్యుత్ సరఫరా చేసే విధంగా సోలార్ ప్యానళ్ళు ఏర్పాటు చేయాలని, పాఠశాల నిర్మాణానికి అవసర మైన ఇసుక, స్టీల్, సిమెంటు అన్ని ముందే సమకూర్చుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు ,కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. భవన నిర్మాణాలలో ఏవైనా మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే ముందే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, టీజీఈడబ్ల్యు ఐడిసి డిప్యూటీ ఇంజనీర్ శైలజ, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.



# ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

### కేంద్రానికి శశిథరూర్ సూచన

న్యూఢిల్లీ,జూలై31(వార్త వేదిక సూర్య): ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గదన్ని కాంగ్రెస్ సీనియర్ నేత,ఎంపి శశిథరూర్ అన్నారు. ఇఇ మన వాణిజ్యంపై తీవ్రప్రభావం చూపుతుందని అన్నారు. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత వాణిజ్యానికి అమెరికా అతి పెద్ద మార్కెట్. మన ఎగుమతులే 8790 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయి. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చు. టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం కలుగుతుంది. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించొచ్చు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థం లేనివిగా ఉన్నాయి. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉంది. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేం. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని థరూర్ పేర్కొన్నారు. తర్వాత ఎం జరుగుతుందనేది కొనసాగుతున్న చర్చలపై ఆధారపడి ఉంటుందన్నారు. అమెరికా ఒత్తిడికి లొంగి పోకుండా.. న్యూఢిల్లీ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.



## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**దంతాలపల్లి, జులై 31(వార్త వేదిక సూర్య):** దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో జరిగినటువంటి పద్మశాలి సంఘం ఎన్నికల్లో గ్రామంలోని విప్లవవాడ మూడు కీలక పదవులను కైవసం చేసుకున్నారు అధ్యక్షుడిగా దుస పురుషోత్తం, ఉపాధ్యక్షుడిగా తుమ్మ యాదగిరి ,కార్యదర్శి చలమోల శ్రీనివాస్, కోశాధికారి కస్తూరి రామ్ నరసయ్య, కార్యవర్గ సభ్యులుగా రాపోలు శ్రీనివాస్ దుస దయాకర్ , ఎన్నం జోగయ్య, కూరపాటి ఏకాంతం, రాపోలు అశోక్ ఎన్నికయ్యారు ఎన్నికైన సభ్యులందరి నీ, కుల బాంధవులందరూ అభినందించారు.

## అక్షర హైస్కూల్లో ఘనంగా మాక్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం

**దంతాలపల్లి, జులై 31(వార్త వేదిక సూర్య):** దంతాలపల్లి మండలంలోని అక్షర హై స్కూల్లో జరిగినటువంటి నమూనా ఎన్నికలకు సంబంధించి మొదటి ఘట్టం నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగింది ఈ కార్యక్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గా దంతాలపల్లి మండలం జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు అక్షర హై స్కూల్



కరస్పాండెంట్ సింగరపు యాకయ్య మరియు ప్రధాన అధికారిగా తిరునగరి శ్రీధర్ రిటర్నింగ్ ఆఫీసర్ గా తుమ్మ రఘురాం అధికారుల మధ్య అభ్యర్థులు తమ నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా కొనసాగించారు అనంతరం తమ నామినేషన్లను పరిశీలన అధికారి తండ అశోక్ కు సమర్పించారు. ఈ నామినేషన్లను మొదటి తారీఖున పరిశీలన అనంతరం రిటర్నింగ్ ఆఫీసర్ కు సమర్పిస్తానని అశోక్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

**- సాధనబోయిన కృష్ణ, మాజీ సర్పంచ్ చెన్నూరు**

**చెన్నూర్, జులై 31(వార్త వేదిక సూర్య):** స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని చెన్నూరు మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం రోజున బిఆర్ఎస్ నేతలతో కలిసి చెన్నూరు ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీలలా బీసీ




రిజర్వేషన్లు అమలు చేయడం ఆలస్యం చేస్తే ఊరుకోబోమని, త్వరగతిన 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోపాటు, ఖాళీగా ఉన్న మూడు మంత్రి పదవులకు బీసీ సామాజికవర్గానికి కేటాయించాలని కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తుమ్మ రమేష్, కొప్పుల రవీందర్, ఎండీ నయాబ్, జడల మల్లేష్, వెంకటరాజంతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ప్యూరో నాచురల్ సిబ్బందిని సన్మానించిన చిలుక ఉపేందర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూలై 31(వార్త వేదిక సూర్య):** ఆర్ కె పురం డివిజన్ వాసవి కాలనీలో గల ప్యూర్ ఓ నేచురల్‌లో సరకులు కొనడానికి వచ్చిన వినియోగదారుడి విలువైన బంగారు ఉంగరం దుకాణంలో పడిపోయింది. అందులో పనిచేస్తున్న నందినికి దొరికింది. వెంటనే తను విషయాన్ని యజమాన్యానికి తెలియజేసి ఆ



ఉంగరాన్ని అందజేసింది. తర్వాత ఒక వినియోగదారుడు లక్ష రూపాయల విలువ చేసే బంగారు ఉంగరం పోయిందని వచ్చి అడగగా దుకాణం యజమాని అతనికి బంగారు ఉంగరాన్ని అందజేశారు. ఈరోజులలో కూడా ఇంత నిజాయితీగా పోయిన వస్తువును తిరిగి ఇవ్వడం అనేది గొప్ప విషయమని వినియోగదారుడు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో నిజాయితీగా, బాధ్యతతో తమ కర్తవ్యాన్ని నిర్వహించిన ఉద్యోగి నందినిని యజమాన్యం అభినందించి రూ. 5 వేలు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి నందినిని అభినందించి సన్మానించారు. ఈకార్యక్రమంలో వ్యాపారవేత్తలు నవీన్ కుమార్, వినయ్, దుకాణం యాజమానులు మోహన్, అశోక్ మేనేజర్ నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎల్ బి నగర్, (వార్త వేదిక సూర్య):** గడ్డిఅన్నారం డివిజన్ శారద నగర్‌లోని రెడ్డి బ్రదర్స్ లేన్‌లో బర్ల శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# బాల కార్మిక వ్యతిరేకంగా (నిషేధంపై) అవగాహన కార్యక్రమం

**ఎల్ బి నగర్, జులై 31(వార్త వేదిక సూర్య):** ముందుకు ఒక అడుగు - బాల కార్మిక వ్యతిరేకంగా గొంతు కలిపే ప్రతి పౌరుడూ మార్పు దిశగా ఒక శక్తివంతమైన చిహ్నం అవుతారు. ఆపరేషన్ ముస్కాన్-XIలో భాగంగా రాచకొండ పోలీస్ కమీషనర్ శ్రీ జి. సుధీర్ బాబు, ఐ.పి.యస్., గారి ఆదేశానుసారం, రాచకొండ యస్.ఓ.టి. ఎల్.బి.నగర్ ఇంచార్జ్ అడిషనల్ డి.సి.పి. శ్రీ యం.డి. షాకీర్ హుస్సేన్ గారి సూచనల మేరకు రాచకొండ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (AHTU) ఇనస్పెక్టర్ యస్. దేవేందర్, యస్.ఐ. కె.రాములు, ఏ.యస్.ఐ. వెంకట స్వామి, మహిళా ఏ.యస్.ఐ. శ్రీమతి అనురాధ అధ్వర్యంలో IDA ఉప్పల్ లో గల హెరిటేజ్ ఫూడ్స్ ఉద్యోగులకు అవగాహనా సదస్సును నిర్వహించడం జరిగింది. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం, వారి విద్యా అభివృద్ధికి తోడ్పడుదాం అనే నినాదం తో జరిగిన ఈ సదస్సులో ఇనస్పెక్టర్ యస్. దేవేందర్ మాట్లాడుతూ లేబర్ అంటే పిల్లలు చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పని చేయడం, చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పిల్లలు చేసే ఏదైనా పని చైల్డ్ లేబర్ అవుతుంది. సాధారణంగా, 14 లేదా 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు పనిలో ఉంటే, అది చైల్డ్ లేబర్ అవుతుంది. చట్టవిరుద్ధంగా పిల్లలను పనిలో పెట్టుకోవడం వారిచే పనులు చేయించడం వలన మానసిక, శారీరక



రుగ్మతలకు లోనవుతారు. ఇది వారి ఆరోగ్యం, విద్య మరియు వారి శ్రేయస్సుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. వారి భద్రత మరియు అభివృద్ధికి హాని అవుతుంది. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే బాలకార్మిక వ్యవస్థను సమూలముగా కూకటివేళ్ళతో పెకలించి బాలల హక్కులను కాపాడటం, వారి భవిష్యత్తును నిర్మించడం, వారి అభివృద్ధికి పూలబాట వేయగలం. బాలకార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం 1986 ప్రకారం, 14 ఏళ్లలోపు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ప్రమాదకర వృత్తులలో నియమించడం ఖచ్చితంగా నిషేధించ బడింది. బాలల భవిష్యత్తును కాపాడటమే సమాజ బాధ్యత. ఈ దిశగా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, మరియు సమాజం మొత్తం కలిసికట్టుగా ముందడుగు వేయాలి. 14 ఏళ్ల లోపు పిల్లలెవ్వరూ కూడా శారీరక శ్రమకు గురయ్యే పనుల్లో పాల్గొనరాదు. పిల్లలు పాఠశాలలో చదివే వయస్సులో శ్రమించడం వల్ల వారి ఆరోగ్యం, అభివృద్ధి, విద్యా అవకాశాలు పూర్తిగా దెబ్బతింటాయి. ఇది వారికి మానసికంగా, శారీరకంగా నష్టాన్ని కలిగించగలదు. దేశ భవిష్యత్తు అయిన బాలలను కార్మికులుగా మార్చడం అనేది నేరమే కాకుండా అనాగరిక చర్య.ఈ సందర్భంగా పిల్లలను పాఠశాలలకు పంపాలని, వారి హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ అవగాహనా సదస్సుకు సుమారు 350 మంది ఉద్యోగులు హాజరు అయినారు.

# రూ.1.28 కోట్ల ప్రజా ధనం వృథా అవుతోంది..

**మణికొండలో సిసి కెమెరాల పరిస్థితిపై బిఆర్ఎస్ యువజన విభాగం ఆవేదన**

**ప్రజాభద్రతకు కళ్లు కావాల్సిన కెమెరాలు.. కనబడుతున్నాయిగానీ చూపలేవు!**

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 31(వార్త వేదిక సూర్య):**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో దాదాపు రూ. 1.28 కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ప్రస్తుతం పర్యవేక్షణ లేకుండా వాడుకలో లేకుండా పడి ఉన్నాయని, ఇది ప్రజా ధనం వృథా కాకూడదని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

స్థానిక యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్, నాయకులు అందె లక్ష్మణరావు, కందాడ ప్రవీణ్, తిరుపతి, కిరణ్,



బాబురావు, వేణు గోపాల్ రెడ్డి తదితరులు మాట్లా డుతూ, సమాజంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ, దొంగతనాల నిరోధం, నేరాల వెలికితీతకు సిసి కెమెరాలు ఎంతో కీలకం. అయితే మణికొండలో ఏర్పాటు చేసిన కెమెరాలకు సంబంధించి పర్యవేక్షణ లేకపోవడంతో అవి ఎండలకు ఎండిపడి, వానలలో తడిసి పనికిరాని స్థితికి చేరుకున్నాయి,అని తెలిపారు. ఇటీవల గోల్డెన్ టెంపుల్ వద్ద పిల్లలను స్కూలుకు తీసుకెళ్లుతున్న సమయంలో జరిగిన ఆటో ప్రమాదం, అలాగే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పైప్ లైన్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదం సందర్భాలలో సిసి ఫుటేజ్ లేకపోవడం వల్ల పోలీసులు దర్యాప్తులో ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులతో కలిసి తగిన చర్యలు తీసుకొని, కెమెరాలకు పర్యవేక్షణ మరియు నిర్వహణ ఉండేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.

మున్సిపల్ కమిషనర్‌కు ఈ విషయమై సమాచారం అందించినపుడు తనకు ఇప్పటి వరకూ తెలియదని పేర్కొంటూ, దీనిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# మహేశ్వరంలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవం ప్రారంభం

**"తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వండి: స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండి"**

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 31(వార్త వేదిక సూర్య):**

మహేశ్వరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 234 అంగన్వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవం (ఆగస్టు 1 నుండి 7 వరకు) ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సీడీపీఓ జి.శాంతి తెలిపారు. థీమ్:"తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వండి: స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండి"

ఈ కార్యక్రమాల్లో భాగంగా,తల్లిపాలు ఇచ్చే ప్రాముఖ్యత, శిశు ఆరోగ్యానికి తల్లి పాల వల్ల కలిగే ప్రయోజనాలు, మరియు సబ్టిట్యూట్‌ల (అదనపు పాలు/పౌడర్లు) వాడకాన్ని తగ్గిం చడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నారు.

వారోత్సవంలో ప్రధాన కార్యాచరణలు: ఆగస్టు 1: గృహ సందర్శనలు - 3వ త్రైమాసిక గర్భిణులు, 0-24 నెలల పిల్లల తల్లులకు కౌన్సెలింగ్. ఆగస్టు 2: గ్రామ/వార్డు స్థాయిలో వి హెచ్ ఎస్ ఎన్



డి కార్యక్రమాలు, ప్రభుత్వ, ప్రైవేట్ ప్రసూతి ఆసుపత్రుల సందర్శన. ఆగస్టు 4: 'అన్నప్రాశన' పై అవగాహన - 6 నెలల తర్వాత అనుబంధ ఆహారానికి సంబంధించి సమాచారం అందించడం ఆగస్టు 6: పిల్లల ఇళ్ల సందర్శనలు - తల్లిపాలు, తల్లి-బిడ్డ బంధం, ఫీడింగ్ విధానం, పద్ధతులపై మార్గనిర్దేశం. ఆగస్టు 7: స్వయం సహాయక సంఘాల సమావేశాలు - మహిళల సంక్షేమం, పిల్లల



పోషణపై చర్చలు. ప్రతి రోజూ: "ఇంటింటికి అంగన్వాడీ కౌన్సిలింగ్" పుస్తకం ఆధారంగా ఇంటింటికీ సందర్శించి, కుటుంబ సభ్యుల (ముఖ్యంగా పురుషుల) భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తారు.

ఈ వారోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అంగన్వాడీ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ముందడుగు వేస్తున్నామని సీడీపీఓ పేర్కొన్నారు.

# విద్యకు ప్రోత్సాహం, ఉన్నత లక్ష్యాలకు మార్గదర్శనం

- **ఉత్తమ విద్యార్థి అభినందన సభలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**
- **విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు సామూహిక కృషి అవసరం - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 31(వార్త వేదిక సూర్య):**

రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆరాంఘర్ చౌరస్తాలోని గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో, సి ఎస్ ఎం ఫౌండేషన్ మరియు తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహించిన "ఉత్తమ విద్యార్థి అభినందన సభ" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, విద్య జీవితాలను మార్చే శక్తి అని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తే వారు కూడా ఉన్నత శిఖరాలను చేరుకోగలరని అన్నారు. యువతరం నైతిక విలువలు, సేవా దృక్పథం కలిగి సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యను కేవలం ఉద్యోగం కోసమే కాకుండా జ్ఞాన సముపార్జన కోసం ఉపయోగించుకోవాలని






సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పడుతోందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాధిస్తున్న విజయాలు ప్రశంసనీయమని కొనియాడారు. ఇలాంటి అభినందన కార్యక్రమాలు విద్యార్థులకు మానసిక ప్రోత్సాహాన్ని ఇస్తాయని, మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ప్రణాళికలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో వివిధ ప్రాంతాల నుంచి ఎంపికైన ఉత్తమ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యా సంస్థల ప్రతినిధులు, సంఘాల నాయకులు, తల్లిదండ్రులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# బోనులో చిరుత

**- మంచిరేవులలో అటవీశాఖ ఆపరేషన్ విజయం**

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 31(వార్త వేదిక సూర్య):**

రంగారెడ్డి జిల్లా, మంచిరేవుల ప్రాంతాన్ని భయపెట్టిన చిరుత పులిని అటవీశాఖ అధికారులు విజయవంతంగా బంధించగలిగారు. గత కొన్ని రోజులుగా మృగవాని నేషనల్ పార్క్, గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్, గోల్కొండ ఆర్టిలరీ కేంద్రం ప్రాంతాల్లో చిరుత సంచరిస్తుండటంతో స్థానికులు ఆందోళనకు లోనయ్యారు. చిరుత సంచారాన్ని గమనించిన గ్రేహౌండ్స్ గస్తీ సిబ్బంది ఈ సమాచారం అటవీశాఖ అధికారులకు అందించడంతో ప్రత్యేక చర్యలు ప్రారంభమయ్యాయి. అధికారులు వేట మొదలుపెట్టి, ఎనిమిది ట్రాప్ కెమెరాలు, నాలుగు బోన్లు ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల్లో కంటిన్యూగా నిఘా పెట్టారు. తాజాగా మంచిరేవుల ఈకోటిక్ పార్క్ లో ఏర్పాటు చేసిన బోనులో చిరుత పులి చిక్కినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలు కూడా ఇప్పటికే రికార్డయ్యాయి. ఈ విజయం పట్ల అటవీశాఖ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల ప్రకారం, బోనులో చిక్కిన చిరుతను కొద్దిసేపట్లో నెహ్రూ జూలోకి (హైదరాబాద్ జూ పార్క్) తరలించనున్నట్లు తెలిపారు. చిరుత ఆరోగ్య పరిస్థితి శుభ్రంగా ఉన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసారు. దీనికి సంబంధించిన వైద్య పరీక్షలు త్వరలోనే నిర్వహించనున్నారు. ప్రజల భద్రతకు మించినది లేదు అటవీశాఖ అటవీశాఖ సిబ్బంది ఎంతో వ్యూహాత్మకంగా, జాగ్రత్తగా చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల అధికారులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతే మాకు ప్రధానం. చిరుత పులిని హానికరం కాకుండా బంధించేందుకు టెక్నాలజీతో పాటు శ్రమను వినియోగించాం అని అధికారులు తెలిపారు.



## చెట్ల కొమ్మలు పిచ్చి మొక్కలు చెత్త తొలగింపుకు చర్యలు చేపట్టాలి

**మోత్కూరు, జులై31 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 7 వార్డులో ఉన్న వడ్డెర కాలనీలోని ఓ వీధిలో చెట్ల కొమ్మలు, పిచ్చి మొక్కలు, చెత్తా చెదారంతో నిండిపోయి కాలనీవాసులు సజావుగా నడవలేని దుస్థితికి నెలకొంది... వర్షా కాలం కావడంతో గల్లీలో పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల ఈగలు, దోమలు ఎక్కువైయ్యయని తద్వారా శరీరంలో దురద, ఏర్పడటం తో పాటు విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నాయని ఆ కాలనీ వాసులు పేర్కొన్నారు. అదే విధంగా ఈ చెత్త, చేదరంతో పాములు, తేళ్లు వస్తాయని ,మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ఈ కాలనీ పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి, పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని శుభ్రం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## కమ్యూనిస్టులు కాదు.. మారాల్సింది మతోన్మాదులే..

**- సిపిఎం నేత గుండు వెంకట నర్సు**

**మోత్కూరు,జులై31 (వార్తా వేదిక సూర్య):** లిమారాల్సింది నిత్యం పేదలకోసం పోరాడుతున్న కమ్యూనిస్టులు కాదని - మతంపేరుతో ప్రజల మధ్య విబేదాలు సృష్టించి దేశాన్ని అదోగతి పాలు చేస్తున్న బీజేపీ వైఖరిలో మార్పు రావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు గురువారం ఒక ప్రకటనలో కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఇటీవల అవగాహన లేకుండా కమ్యూనిస్టులు మారాలని ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించారు. పేదల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులు మారాలా లేక ఈ దేశ సంపదను అదాని అంబానీ లకు దోచిపెడుతూ, పేద



ప్రజలపై పన్నుల పేరుతో అధిక బారాలు వేస్తున్న బీజేపీ వైఖరి మారాలో, తెల్చుకోవాలని అన్నారు. కమ్యూనిస్టుల గురించి మాట్లాడే ముందు కమ్యూనిస్టుల పోరాటాలు, వారి త్యాగాలను గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఇప్పటికైనా కమ్యూనిస్టులపై బీజేపీ మత రాజకీయాలను మానుకొని, పేద ప్రజల పక్షాన ఆలోచన చేస్తే బాగుంటుందని సూచించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్

**మోత్కూరు, జులై31 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మాది రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల దేవి, అండాలు, సైదులు కుమార్తెల క్రాంతి చైతన్య, నలిని ప్రియ, కృప క్రాంతిల, నూతన పట్టు వస్త్రాలం



కరణ మహెూత్సవం మండలంలోని శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామి ఫంక్షన్ హాల్లో గురువారం జరిగింది.

ఈ చిన్నారులను ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్ రాజ్, బిసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు, బుంగ పట్ల యాకయ్య, స్థానికులు తీగల నవీన్, కల్వల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మా రెడ్డిపల్లి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట, జులై31 (వార్తా వేదిక సూర్య):** రామన్న పేట మండల పరిధిలోని వెల్లంకి, సిరిపురం గ్రామాల్లో ప్రవహించే ధర్మా రెడ్డి కాలువ నిర్మాణ పనులను అధికారులతో, రైతులతో కలిసి గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తొందరలోనే కాలువ నిర్మాణ పనులను పూర్తి చేసి రైతన్నలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ధర్మా రెడ్డి పల్లి కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

ఆయకట్టు చుట్టూ తిరుగుతూ కాలం నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వేముల వీరేశం వేగవంతంగా మిగతా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో అందరికీ రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు

**- సర్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**సంస్థాన్ నారాయణపురం, జులై31 (వార్తా వేదిక సూర్య):** సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోనీ సర్వేల్ గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను సర్వేల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షబ్బీర్,కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నిరంతర ప్రక్రియని పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్, గ్రామశాఖ కోశాధికారి వీరమల్ల పెంటయ్య, గ్రామశాఖ ఉపాధ్యక్షులు సుక్క స్వామి,గ్రామశాఖ కార్యదర్శి రాజేష్ యాదవ్,కార్యదర్శులు బోయ నరసింహ,పగిళ్ల శీను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్త శేఖర్ రెడ్డి, ఎల్లంకి చంద్రయ్య,వెనుముల శంకర్ రెడ్డి,బాజా అంజయ్య, రమేష్, జమాల్,రఘు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు మహేష్,గోపి, సాయి,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పంచాయతీ కారోబార్ ఈశ్వర్,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టు, షూ పంపిణీ చేసిన కంచుకట్ల సంపత్

**గట్టుప్పల, జులై31 (వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల్ మండలం లోని అంతంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30.000 వేలు విలువైన 90 మంది విద్యార్థినీ విద్యార్థులకు షూ టై బెల్టు ఉచితంగా



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ పంపిణీ చేశారు.

వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడిన వారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని మునుగోడు నియోజకవర్గం శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని నావంతు కృషిగా ప్రభుత్వ పాఠశాలకు చేస్తానని తెలిపారు. గ్రామస్తులు ఉపాధ్యాయులు కంచుకట్ల సంపత్ ను ఘనంగా సన్మానించారు. మీరు అందించిన ఈ సహాయం పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ ను ఘనంగా సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాలు వి.జయప్రద,



గట్టుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామం జగన్నాథం ,గ్రామశాఖ అధ్యక్షులు ఐలయ్య ,మాజీ సర్పంచ్ శేఖర్, చందా వెంకటేశం, మోతిలాల్ ,చెరుకు నరసింహ,విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి ఎన్నిక

**నాలుగున్నర దశాబ్దాల దామోదర్ రెడ్డి సుదీర్ఘ పోరాటానికి మోత్కూరు ప్రాంతానికి జిల్లా కార్యదర్శిగా దక్కిన అరుదైన గౌరవం.**

**మోత్కూరు, జులై31 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలం ముషిపట్ల గ్రామానికి చెందిన ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన యానాల దామోదర్ రెడ్డి తన చిన్నతనము నుంచే ఉద్యమాల లక్షణాలను అలవార్చుకొని 1978 సం..నుంచి అఖిలభారత విద్యార్థి సమాఖ్య ( ఏ.ఐ.ఎస్.ఎఫ్ ) లో చేరి అక్కడి నుంచి ఏ.ఐ.ఎస్ ఎఫ్ తో పాటు ఏఐవైఎఫ్ లో క్రియాశీలక పాత్ర పోషించారు. 1986సం..లో భారత కమ్యూనిస్టు పార్టీ( సి.పి.ఐ) మండల ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1987 సంవత్సరంలో ముషిపట్ల గ్రామ సర్పంచిగా, 2002లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు గా, అదే సంవత్సరం నుంచి రైతు సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి 2005 సం..లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా 2016లో నూతన జిల్లాల పునర్విభజనలో భాగంగా ఏర్పాటైన యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి 2025 జూలై 28 వరకు కొనసాగారు.సుదీర్ఘ 45 ఏళ్ల దామోదర్ రెడ్డి పోరాటాలను నిర్వహించారు. ఆయన సుదీర్ఘ అందిస్తున్న సేవలను గుర్తించి జూలై 29 వలిగొండ మండలం కేంద్రంలో జరిగిన సిపిఐ జిల్లా మహాసభలలో జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా దామోదర్ రెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసింది.



జిల్లా కార్యవర్గ తీర్మానాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు దామోదర్ రెడ్డి నియామకాన్ని ఆమోదముద్ర వేశారు. తనను జిల్లా కార్యదర్శిగా నియమ కానికి సహకరించిన జిల్లా కార్యవర్గానికి, రాష్ట్ర నాయకత్వా నికి దామోదర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సిపిఐ జిల్లా కార్యదర్శి నియమకమైన తొలిసారిగా దామోదర్ రెడ్డి గురువారం మోత్కూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న బస్వాపురం, గంధమల్ల ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టాలన్నారు. బునాది గాని కాల్వకు నిధులు మంజూరైనా అడుగులు ముందు సాగుతూ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి లో అన్ని వసతులతో కూడిన వైద్యం అందించాలని, రోగులకు వైద్య సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలని కోరారు.

గత ఐదేళ్ల నుంచి వృద్ధాప్యంతో బాధపడుతున్న వయోవృద్ధులకు, భర్తను కోల్పోయిన వివాహిత మహిళ లకు పెన్షన్ దరఖాస్తులు ప్రభుత్వం తీసుకోవడం లేదని, పెన్షన్ దరఖాస్తులను వెంటనే తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకై జిల్లాలో అన్ని వర్గాలను కలుపుకొని త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని దామోదర్ రెడ్డి తెలిపారు.

## కుల వివక్ష చేసే వారిపై కఠిన చర్యలు

**- జిల్లా.ఎస్.సి.ఎస్.టి.విజిలెన్స్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్**

**మోత్కూరు, జులై31 (వార్తా వేదిక సూర్య):** జిల్లాలో ఎస్సి, ఎస్టీలపై ఎవరైనా కుల వివక్షత ప్రదర్శిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని జిల్లా ఎస్సీ ,ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ అండ్ సభ్యులు దాసరి తిరుమలేష్ హెచ్చరించారు. గురువారం నాడు మండలంలోని అనాజీ పురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం తహ శీల్దార్ పి.జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టీలకు





న్యాయంగా పరంగా లభించే హక్కులను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. విద్యారంగంలో ఎస్సి, ఎస్.టి.లకు మంచి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఏమాత్రం వెను కడుగు వేయకుండా ముందుకు సాగాలని కోరారు.ఇటీవల మోత్కూర్ మండలంలో గ్రూప్-2 ఉద్యో గాలు పొందిన ఎస్సి ఎస్టీ అభ్యర్థులను రానున్న పౌరహక్కుల దినోత్సవంలో సన్మానించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని తహశీల్దార్‌ను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎం.ఈ.ఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, మండల వైద్యాధికారి హేమంత్, హెచ్ .డబ్ల్యు ఓ రాజాలు బాయి, ఆర్.ఐ దాసరి శ్రీనివాస్, ఏఎస్సై శ్రీను, హెడ్ కానిస్టేబుల్ నర్సింహ్మా, పంచాయితీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి చేసిన నోముల జీవిత లింగస్వామి

**రామన్నపేట, జులై31 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామ కాంగ్రెస్ నాయకులు నోముల లింగస్వామి కుమారుడు నోముల అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఇతర సామగ్రి అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ. సేవాభావాన్ని కనబర్చడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల సుదర్శన్, నోముల లింగస్వామి, నోముల ప్రవీణ్,నోముల విష్ణు, నోముల కృష్ణ,సుర్వి అశోక్, శ్రీకాంత్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు సాధన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**భువనగిరి, జులై31 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు సాధన కోసం ఆగస్టు 4, 5, 6 వ తేదీ న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిరసన



దీక్షకు సంబంధించిన పోస్టర్ ను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సుజిత్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని వర్గాల కు, సంబంధించిన అన్ని కులాల కు చెందిన వ్యక్తులు హాజరై నిరాహార దీక్షకు మద్దతు తెలపాలని కోరారు .ఈ నిరాహార దీక్షకు యాదాద్రి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమం లో జిల్లా ఇన్చార్జ్ జాగృతి యూపీఎఫ్ నాయకులు ఎలక్కుండా రామకోటి ప్రజాపతి, రాచమల్ల బాలకృష్ణ నాయి బ్రాహ్మణ, మరియు జాగృతి నాయకులు తంగళ్ళపల్లి శ్రీకాంత్, మంచాల సంతోష్, మచ్చ చక్రవర్తి, చిన్నం ప్రభాకర్, వెల్దుర్తి సాయినాథ్, మందువా మహేష్, భానుచందర్, మహావీర్, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల కోసం ఉద్యమిస్తాం...

**- హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**

**సంస్థాన్ నారాయణపురం, జులై31 (వార్తా వేదిక సూర్య):** వరంగల్ కోర్టు ఆవరణలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిలభారతీయ న్యాయవాద సంయుక్త ఆదివక్త మంచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పడే మరియు జూనియర్లకు 5 వేల ఉపకారవేతనం ఇవ్వాలని పోరాటాలు నిర్వహిస్తామన్నారు రాబోయేటటువంటి బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికల్లో మీ



అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు నాకు వేసి గెలిపించవలసిందిగా కోరుచున్నాము అన్నారు ఇబ్రహీంపట్నం కోర్టు బార్ అసోసియేషన్ సోసియేషన్ ప్రెసిడెంట్ వలస సుధీర్ మాట్లాడుతూ నర్రి స్వామి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే సామాజిక న్యాయం కోసం న్యాయవాదుల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వలుస సుధీర్, రమాకాంత్ జనరల్ సెక్రెటరీ, జైపాల్ వైస్ ప్రెసిడెంట్, లేడీ రిప్రజెంటేటివ్ అరుణ కోటేశ్వరరావు, మాధవ్, కమలాకర్,అనేక మంది న్యాయవాదులు పాల్గొన్నారు.








## నూతన ఎస్సై సంజీవరెడ్డిని కలిసి సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**గట్టుప్పల, జులై31 (వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల మండల నూతన ఎస్సై ఎం సంజీవ రెడ్డి ని బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. కలిసిన వారిలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్, చిలుకురి అంజయ్య, గంజి కృష్ణయ్య,నారని జగన్ భవాండ్ల శ్రీనివాస్, నెలాంటి వెంకటేశం,పున్న ఆనంద్ పాల్గొన్నారు.

## కామ్రేడ్ పూనెం లింగయ్య వర్ధంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జులై31 (వార్తా వేదిక సూర్య):**
పట్టణ కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంన రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పూణే లింగన్న 6వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ నాయకుడు పగడాల శివ మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని , భూమిలేని పేదలకు భూమి పంచాడని , ఆయన చేసిన సేవలను కొనియాడారు . బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దేశ సంపదను లూ టీ చేస్తుందని, 3200 ఎకరాల అడవిని ఆదానికీ కట్ట పెట్టడం కోసం




ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను నక్సలైట్లను అత్యంత క్రూరంగా హత్య చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్కు ధర దత్తం చేస్తున్నారని , ప్రభుత్వం కార్పొరేట్ కు అనుకూల విధానాలను అనుసరిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై నిత్యవసర ధరలను పెంచి పన్ను ల భారం మోపుతున్నారని విమర్శించారు. లింగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజల ఉద్యమించాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో నాయకులు పగడాల శివ, పోతగల నరసింహ , గోరుగంటి ముత్యాలు, పాక లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు .

## అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి

**- చిలకమర్రి గణేష్ మాదిగ**

**భూదాన్ పోచంపల్లి, జులై31 (వార్తా వేదిక సూర్య):** అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ఎం ఆర్ పి ఎస్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు చిలక మర్రి గణేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఎస్సీ



వర్గీకరణ కోసం ఉద్యమ సేవకు లుగా పనిచేసిన కుక్క చంద్రయ్య, గుర్రు మైసయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . వారి కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎస్సీ సంక్షేమ పథకాల్లో అమరవీరుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జులై మాసం మాదిగల ఆత్మగౌరవ మాసంగా నిలుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుక్క సుదర్శన్, బొడ్డు నర్సింగరావు, గుర్రు బిక్షపతి, సత్యవతి, ఎడ్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## నేనావత్ దేశ్యా నాయక్ నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ, జూలై 31(వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండలంలోని గన్యా నాయక్ తండా కు చెందిన నేనావత్ దేశ్యానాయక్ గారి నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్



# ఆగస్టు 13న హైదరాబాద్‌లో చేయూత పెన్షన్ దారుల మహాగర్జన

- **ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్‌లన్ని తక్షణమే పెంచాలి**
- **పేస్ రికగ్నయిజేషన్ లో ఐరిష్ సిస్టమ్ ద్వారా సమస్యలు వస్తున్నాయి పెన్షన్ భట్వాడ సులభతరం చేయాలి**
- **ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**ఆత్మకూరు (ఎం),జూలై 31 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు, నేత, గీత,బీడీ కార్మి కులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల చైతన్య మహాసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు.అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్



పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు.అదే విధంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు, వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పెన్షన్ దారులకు ముఖ్య మంత్రి హామీ ఇచ్చి 19 నెలల గడిచిందని తక్షణమే మానవీయ కోణం లో పెన్షన్ లు పెంచి పెన్షన్ దారుల సమస్యలు తీర్చాలని అన్నారు.నూతనంగా ప్రవేశ పెట్టిన పేస్ రికగ్నైజెషన్ సిస్టమ్‌లో కొందరికి ఐరిష్ పని చేయడం లేదని వారికి పెన్షన్ భట్వాడ సులభంగా జరిగేలా చూడాలని అన్నారు.

ఆగస్టు 13న లక్షలాది మంది పెన్షన్ దారులతో ఎల్ బీ స్టేడియంలో మహా గర్జనను నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల నాయకులు యాస వెంకట్ రెడ్డి,వృద్దుల సంఘం నాయకులు గట్టు రాములు మాదిగ,మధు సూదన్ రెడ్డి, గీత కార్మిక, నేత కార్మిక , వితంతువుల హక్కుల పోరాట సమితి నాయకులు లోడి శ్రీనివాస్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, మొగిలిపాక చంద్రయ్య, పంజాల యశోద, సున్నం సోమయ్య, శ్రీనివాస్ చారి, ఎలిమినేటి చంద్రయ్య, ఎలిమినేటి యాదయ్య, రాగిరు లింగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**మోత్కూరు,జులై31 (వార్తా వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ల బిల్లు నుండి ముస్లింలను తొలగించకుండా పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టడం సాధ్యం కాదని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య అన్నారు .గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లు పేరుతో పథకం ప్రకారం బీసీలను మోసం చేయడానికి .అమలు చేయడం సాధ్యం కాకుండా పార్లమెంటులో బిల్లు ఆమోదించకుండా ఉండడానికి ముస్లింలను బీసీ రిజర్వేషన్లతో ఏర్పాటు చేయడం దుర్మార్గమన్నారు.

కాంగ్రెస్ పార్టీ తాము ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు బిజెపి ప్రభుత్వం ఆమోదించడం లేదని ముస్లింలకు వ్యతిరేకమని



బురదజల్లే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. 4 శాతం రిజర్వేషన్లు ఉన్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 23% రిజర్వేషన్లు ఉన్న బీసీలకు ఎంత రిజర్వేషన్లు కల్పిస్తారని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు .కాంగ్రెస్ పార్టీ బీసీలను ముస్లింలను తమ వైపు తిప్పుకోవడానికి రిజర్వేషన్ల రాజకీయం చేస్తున్నారని ఈ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో బిల్లు పెట్టడానికి కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్ర ముఖ్యమంత్రులు మంత్రులు ఢిల్లీలో నెల రోజులు నిరాహార దీక్ష చేసిన పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం సాధ్యం కాదని అన్నారు కాంగ్రెస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీ బిల్లు నుంచి ముస్లింలను తొలగిస్తే పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టడానికి సాధ్యమవుతుందని సోమయ్య తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ, కార్యదర్శి ముత్తినేని తిరుమలేష్, నాయకులు నరుకుడు బిందెల శ్రీను, టంగుటూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆల్కాపూర్ నేతాజీ పార్క్‌లో భారతీయ యోగా సంస్థాన్ వ్యవస్థాపకుడు ప్రకాశలాల్ జీకి నివాళులు

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 31(వార్త వేదిక సూర్య):**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆల్కాపూర్ నేతాజీ పార్క్‌లో "జీవించు జీవింపజేయు" నినాదంతో ప్రతిరోజూ ఉదయం ఉచిత యోగా సాధన చేయిస్తున్నట్లు యోగా టీచర్ బి. సుగుణ తెలిపారు. ఒక దీపం లక్షలాది జీవితాలకు వెలుగునిచ్చి, వారి జీవితాల్లో ప్రకాశాన్ని నింపడమే యోగా సెంటర్ ముఖ్య ఉద్దేశ్యమని హితబోధ చేసిన, భారతీయ యోగా సంస్థాన్ వ్యవస్థాపకుడు, దివంగత ప్రకాశలాల్ జీ 16వ వర్ధంతిని నిర్వహించి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు, సద్గురు ప్రెసిడెంట్ మంజు అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రకాశలాల్ జీకి నివాళులర్పించారు. నూకరాజు, విజయసింహ, మహాజన్, ఉష తదితర యోగా సాధకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రకాశలాల్ జీ ఆశయాలకు అనుగుణంగా ప్రతిరోజూ సంస్థ ఆధ్వర్యంలో నిస్వార్థ సేవతో ముందుకు నడిపించడమే తాము ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని వారంతా ఏకగ్రీవంగా తెలిపారు. ప్రస్తుతం 4,000 మందికి పైగా సాధకులతో భారతీయ యోగా సంస్థ



సేవాభావంతో ఉచితంగా యోగా నేర్పుతోందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యోగా ట్రైనర్ సుగుణ కోరారు. యోగాను సంపూర్ణంగా నేర్చుకొని, సేవాభావంతో సంస్థ ఆశయాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని కూడా ఆమె సూచించారు. దివంగత ప్రకాశలాల్ జీ ఆశయ సాధనకు ఇది తోడ్పడుతుందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మూసీ నదిలో మొసలి - ఫణిగిరి కాలనీ సమీపంలో సంచారం

**అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చిన ఎమ్మెల్యే**

**ఎల్ బి నగర్, జూలై 31(వార్త వేదిక సూర్య):**
ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురి డివిజన్ ఫణగిరి కాలనీ ఆనుకొని ఉన్న మూసి నది ఒడ్డున ఉన్న పురాతన శివాలయం వద్ద గత రెండు రోజుల క్రితం మొసలిని చూసిన స్థానికులు. మూసి నది ఒడ్డున సంచరించే నాలుగు కుక్కల్ని నీళ్లలోకి ఏడ్చికేల్లిందని, భయాందోళన గురై స్థానిక చైతన్యపురి పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది.అట్టి సమాచారం తెలుసుకున్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆ సంఘటన స్థలానికి అటవీశాఖ అధికారులు, స్థానిక నాయకులు మరియు కాలనీ వాసులచే పర్యటించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి అటవీశాఖ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా ఇటువైపు ఎవరు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తక్షణమే మూసి పరివాహక ప్రాంతాల్లో సంచరిస్తున్న మొసళ్లను కట్టడి చేసే విధంగా ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అలాగే చుట్టుపక్కల ప్రజలు కూడా తమ వంతుగా





జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే పశువుల దాన కోసం గడ్డికోసే వారు కొన్ని రోజులు అటువైపు వెళ్లకుండా ఉండడం మంచిది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి శరత్ చంద్ర రెడ్డి, చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, యువనాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కాలనీసభ్యులు కృష్ణరెడ్డి, అధ్యక్షులు అజయ్, ప్రభు, శ్రీనివాస్, రామకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డ్ జారీ నిరంతర ప్రక్రియ...

**దేవరకొండ నియోజకవర్గంలో 11736 కొత్త రేషన్ కార్డులు జారీ.**

**ధాన్యం ఉత్పత్తిలో భారత దేశంలోనే తెలంగాణకు అగ్రస్థానం**

**దేవరకొండ, జూలై 31(వార్త వేదిక సూర్య):**
పిఏ పల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు పక్కన వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నూతనంగా మంజూరు అయిన ఆహార భద్రత కార్డుల మంజూరు పత్రాలను స్వయంగా అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేస్తాం.

నిరుపేద, దారిద్ర రేఖ దిగువనున్న కుటుంబాలకి కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతోనే తెలంగాణ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అదే విధంగా ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని,ఎవరూ కార్డు రాలేదని కంగారు పడొద్దన్నారు.గత ప్రభుత్వ నాయకులు దోచుకోవడమే తప్ప



అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి కడుపునిండా ఆరోగ్యకరమైన అన్నం అందించాలనే సంకల్పంతో, ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నాం. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడమే కాదు, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలు సుఖంగా, సంతోషంగా జీవించేలా పాలన చేస్తున్నాం. ఈ ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ మీ ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నాం.
మహిళలకు ఆర్థిక భరోసా వడ్డీ లేని రుణాలు..
గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు..
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..
రూ.500కే గ్యాస్ సిలిండర్..



200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్..
రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ..
రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా..
ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల పట్ల నిబద్ధతతో అమలు చేస్తూ ముందుకు సాగుతున్నాం.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ కె.శేషాంక్‌కు సన్మానం

**నల్లగొండ,జూలై 31(వార్త వేదిక సూర్య):** డాక్టర్ కె. శేషాంక్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, బోర్డులో డిప్యూటీ సెక్రటరీగా ఆయన చేసిన



అత్యుత్తమ కృషిని గుర్తించి, పి ఓ ఎస్ టి ఎల్ ఎ యన్ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమం లో సహోద్యోగులు, పుల్లయ్య బోర్డు కార్యదర్శి, మాసబ్‌ట్యాంక్, రామంతా పూర్, వనపర్తి, జి పి డబ్ల్యు, సూర్యపేట నుండి ప్రిన్సిపాల్స్,సిబ్బంది. టి-పి ఎ ఎల్ ఎ వ్యవస్థాపకుడు, పోస్ట్ లాన్ సలహాదారు మరియు పి ఎ ఎల్ ఎ -VI, జోనల్ సెక్రటరీ (1996) ,పాలిటెక్నిక్ ఎస్ సి, ఎస్ టి లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మీసాల సైదులు మరియు సభ్యులు శ్యాంరాజ్, వజ్రయ్య, జగన్, లలిత, ఇందిర సిబ్బందితో సహా 300 మందికి పైగా సభ్యులు హాజరయ్యారు.

# దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు

**నల్లగొండ,జూలై 31(వార్త వేదిక సూర్య):** దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల ఆవరణంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బిట్టు శ్రీను, ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం మరియు ఉపాధ్యాయులు మంజులత, సభావత్ వెంకట్ కుమార్



నాయక్, కొండ శ్రీనివాస్, మీనా మరియు విద్యార్థులతో కలిసి కూరగాయల విత్తనాలను నాటారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బిట్టు శ్రీను ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశామని, గార్డెన్ లో పండే కూరగాయలను మధ్యాహ్నం భోజనానికి వాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలునాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**దేవరకొండ, జూలై 31(వార్త వేదికసూర్య):** చింతపల్లి సాయి సన్నిధిలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మరెడ్డి ఏవి రెడ్డి, మాజీ జెపిటిసిలు మాస భాస్కర్, హరి నాయక్, మాజీ ఎంపీపీలు భవాని



పవన్ కుమార్ , మాజీ సర్పంచులు ముచర్ల యాదగిరి గోవర్ధన్, ఉజ్జిని నరేందర్ రావు,నాగభూషన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాగమళ్ళ యాదగిరి, జక్కుల శేఖర్ ప్రకాష్ కంబాలపల్లి సైదులు తదితరులు పాలుగోన్నారు

## ఘనంగా ధ్వజ స్తంభం ప్రతిష్టాపనలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ, జూలై 31(వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండలంలోని గన్యా నాయక్ తండా గ్రామం పరిధిలోని పాలత్య తండా లో సత్తి దేవాలయం ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వచ్చిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్ పాల్గొని ధ్వజస్తంభం ప్రతి ష్టాపన చేశారు అనంతరం వేదపండితులు ఆశీర్వచనలతో, తండా ప్రజలు సంప్రాదయ



నృత్యాలతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్‌కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తి దేవాలయం నిర్మాణంలో నేను పాలుపంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్న అని అన్నారు. దేవాలయం నిర్మాణమే కాకుండా తండా అబివృద్దికి నిరంతరం సహాయ సహకారాలు అందజేస్తానన్నారు అదే విదంగా సత్తి దేవుని ఆశీర్వాదం తండా ప్రజలపై ఎల్లపుడు ఉండాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో తండా ప్రజలు , నాయకులూ తదితరులు పాల్గొన్నారు.









## మంచివిద్యనందించడమే

# రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి

### వైద్యరంగంలో నర్సింగ్ అనేది మొదటి అడుగు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,జూలై 31(వార్త వేదిక సూర్య):** మంచివిద్యనందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ప్రస్తుతం మహిళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో రెండు రోజుల్లో తాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ,నెల రోజుల్లో ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బాత్రూంలు, ఇతర సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపారు. కేరళలో 99.9% అక్షరాస్యత ఉండగా, మన రాష్ట్రంలో 60 శాతం ఉందని, విద్య, నైపుణ్యాలు పెంపొందింప జేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు, అన్ని రకాల విద్యా సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. నర్సింగ్ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, సెల్ ఫోన్ జోలికి వెళ్ళవద్దని, ప్రజలకు మంచి సేవలు అందించాలని, సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 4 న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కనే 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాట శాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ముఖ్యంగా 20 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించనున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 100 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించామని, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్ఎల్ఎం, ఎం ఫార్మసీ, కోర్సులు,భవనాలు మంజూరు చేశారని ,2026-27 సంవత్సరంలో అడ్మిషన్లు సైతం ప్రారంభం కానున్నాయని, లా, ఫార్మసీకి మంచి డిమాండ్ ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విద్యాభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అంతేకాక గత ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టినప్పటికీ గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 6000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ మంచి విద్యను అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, నర్సింగ్ కోర్స్ చాలా ఉత్తమమైనదని, వైద్యరంగంలో నర్సింగ్ అనేది మొదటి అడుగు అని అన్నారు. రోగులు ముందుగా స్టాఫ్ నర్స్ ని సంప్రదిస్తారని, డాక్టర్ కన్నా స్టాఫ్ నర్స్ ముఖ్యమని, రోగి ప్రాణాలు కాపాడటంలో స్టాఫ్ నర్స్ పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మెడికల్ టూరిజం లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అందువల్ల నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకోవాలని ,ప్రస్తుతం నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవనంలో స్టాఫ్ క్వార్టర్స్ ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తదితరులు ఉన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేర దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చు

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ,జూలై 31(వార్త వేదిక సూర్య):** జిల్లా క్లూస్ టీమ్‌కి కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని, జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇక నుంచి నేరం జరిగిన ప్రదేశానికి క్లూస్ టీం త్వరితగతిన చేరుకొని, నేర నమూనాలను సేకరించుటకు నూతన సాంకేతిక టెక్నాలజీతో డి.ఎన్.ఎ.శాంపిల్ కలెక్షన్ కిట్, రక్త నమూనా మరియు సేమన్ కలెక్షన్ కిట్, నార్కోటిక్ డిటెక్షన్ కిట్, పేలుడు పదార్థాల డిటెక్షన్ కిట్, ఎల్.ఈ.డీ. సెర్చ్ లైట్, గ్యాస్ డిటెక్టర్, నేర ఆధారాలను భద్ర పరచి ఫోరెన్సిక్ సేఫ్ డ్రాయింగ్ క్యాబినెట్ లాంటి అన్ని సదుపాయాలు ఈ వాహనంలో కలిగి ఉంటా యన్నారు. ఎప్పుడైన హత్యలు,మానభంగాలు, అనుమానస్పద మరణాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు ఈ పరికరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ




నేర దర్యాప్తు విషయంలో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. అన్ని సదుపాయాలు ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనం లో ఉండడం వలన నేర పరిశోధన సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ ఏ.ఆర్ డీఎస్పీ శ్రీని




వాసులు డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్,ఆర్.ఐ లు సూరప్పనాయుడు, సంతోష్,నరసింహ క్లూస్ టీమ్ ఇంచార్జి ఎస్.ఐ శివ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 1న మిర్యాలగూడలో జరిగే విహెచ్‌పిఎస్ చేయూత

### పెన్షన్‌దారుల నల్లగొండ జిల్లా సన్నాక సభను విజయవంతం చేయండి

### చందంపేట నేరడగుమ్ము మండలాల ఇన్చార్జ్ నల్ల చెన్నయ్య మాదిగ

**దేవరకొండ, జూలై 31(వార్త వేదిక సూర్య):**

దేవరకొండ నియోజకవర్గం లోని చందంపేట మండలంలో గాగిల్లాపురం గన్నేర్లపల్లి తిమ్మాపురం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మిర్యాలగూడెంలో ఆగస్టు1( శ్రీ ఫంక్షన్ హాల్ ) జరిగే సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ చందంపేట నేరడగుమ్ము మండలాల ఇన్చార్జి నల్ల



చెన్నయ్య మాదిగ కోరారు.

ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు కావున వృద్దులు వితంతులు వికలాంగులు పింఛన్ల పెంపుకై నాలుగు వేల నుండి 6000 వరకు 2000 నుండి 4000 వరకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పోరాటాలకు సిద్ధం కావాలని ఆ సభలో నిర్ణయించబోయే సమస్యల పైన తీసుకపోయే నిర్ణయాలకు కట్టుబడి పని చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నేరడగుమ్ము ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి లింగయ్య మాదిగ అధ్యక్షతన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో వృద్దులు వితంతులు వికలాంగులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ప్రభుత్వం నిరంతర ప్రక్రియ

### అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కార్డులను జారీ చేస్తాం.

### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూలై 31(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాయి కృప ఫంక్షన్ హాల్ లో గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డుల మంజూరు పత్రాలను స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. కొండమల్లేపల్లి మండలంలోని కొలుముంతల పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల బాపూజీ నగర్ లో నూతనంగా నిర్మించిన డ్రింకింగ్ వాటర్ పైప్లైన్ ను ప్రారంభించడం జరిగింది.

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ, జెబి



కాలనీలో నూతనంగా నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.

దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో దేవరకొండ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు లబ్ధి పొందాలన్నా రేషన్ కార్డు ప్రామాణికం అని కానీ గత పాలకులు పదేళ్లలో ఒక్క రేషన్ కార్డులు మంజూరు చేయకుండా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టిందని, ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట మేరకు రేషన్ కార్డులు ఇవ్వడమే గాక రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని



అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజాసంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని అన్నారు, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి చేతులు దులుపుకున్నారని కానీ ఇచ్చిన మాట మేరకు మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ ఇండ్ల నిర్మాణాలను చేపట్టారని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం కొండమల్లే పల్లి మండల కేంద్రంలో పలు శుభకార్యాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఛలో గాంధీ భవన్ ముట్టడిలో భాగంగా అక్రమ అరెస్టును చేయడం దుర్మార్గమైన చర్య

**దేవరకొండ, జూలై 31(వార్త వేదిక సూర్య):**

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కాట్రావత్ రాజు నాయక్ ను ఉదయం 4 గంటలకు దేవరకొండ పోలీస్ స్టేషన్ ముందస్తు అరెస్ట్ చేసినారు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లంబాడి ప్రజలం 45 లక్షల మంది తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఉన్నారు కానీ ఒక్క మంత్రి పదవి కూడా ఇయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు దీనివల్ల మా బంజర ప్రజలకు మనోభావాలకు గురవుతున్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత రెవెన్యూ గ్రామపంచాయతీ చేయకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది కావున మా లంబాడి ప్రజలు తగిన గుణపాఠం చెప్పినారు దయచేసి ఇప్పుడు ఉన్న ప్రభుత్వం వెంటనే మా లంబాడి ముద్దుబిడ్డ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంత్రి పదవి ఇవ్వాలని మా లంబాడ ప్రజల తరపున కోరుకుంటున్నాము.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## నల్గొండలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ,జూలై 31(వార్త వేదిక సూర్య):**
నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అభివృద్ధి చేసిన డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సూపరింటెండెంట్ చాంబర్లో ఆసుపత్రిలో ఖాళీ పోస్టుల భర్తీ,నూతన వైద్య పరికరాల ఏర్పాటు,బ్లడ్ బ్యాంక్ కు కావాల్సిన సౌకర్యాలు, ఎం సి హెచ్ కిట్ల పంపిణీ, సివిల్ పనులు వంటి అంశాల పైన అధికారులతో సమీక్ష నిర్వహించారు. నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని విభాగాలకు అవసరమైన వైద్య పరికరాలు,సౌకర్యాలు కల్పిస్తాం అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం అన్ని విభాగాల్లో వైద్య సేవలు బలోపేతం చేస్తామని అన్నారు..

## ఛలో గాంధీ భవన్ ముట్టడిలో భాగంగా అక్రమ అరెస్టును చేయడం దుర్మార్గమైన చర్య

**దేవరకొండ, జూలై 31(వార్త వేదిక సూర్య):**
లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కాట్రావత్ రాజు నాయక్ ను ఉదయం 4 గంటలకు దేవరకొండ పోలీస్ స్టేషన్ ముందస్తు అరెస్ట్ చేసినారు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లంబాడి ప్రజలం 45 లక్షల మంది తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఉన్నారు కానీ ఒక్క మంత్రి పదవి కూడా ఇయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు దీనివల్ల మా బంజర ప్రజలకు మనోభావాలకు గురవుతున్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత



గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత రెవెన్యూ గ్రామపంచాయతీ చేయకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది కావున మా లంబాడి ప్రజలు తగిన గుణపాఠం చెప్పినారు దయచేసి ఇప్పుడు ఉన్న ప్రభుత్వం వెంటనే మా లంబాడి ముద్దుబిడ్డ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంత్రి పదవి ఇవ్వాలని మా లంబాడ ప్రజల తరపున కోరుకుంటున్నాము.

## నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూలై 31(వార్త వేదిక సూర్య):** చింతపల్లి మండలం బోటిమీద తండాకి చెందిన బిఆర్ఎస్ పార్టి నాయకులు నేనావత్ జైపాల్ నాయక్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు



రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు టీవీన్ రెడ్డి, బదేపల్లి పులిరాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ చందర్,పోలకంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు గుడిపల్లి మండలంలో నిరసన సెగలు

**దేవరకొండ, జూలై 31(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం గుడిపల్లి మండల కేంద్రంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కాన్వాయ్ ని గుడిపల్లి గ్రామ రైతులు అడ్డుకున్నారు. తమ గ్రామానికి 7 బి కెనాల్ వాటర్ విడుదల చేయాలని



కోరారు. సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్న తమకు నీరు ఇవ్వక పోడంతో తమ పంట పొలాలు ఎండిపోతున్నయిని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు వదిలేదాకా ఎమ్మెల్యేను కదలనీయమని రైతులు రోడ్డు మీద బైటయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నీళ్లు వదలాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

# చేతి వృత్తిదారుల సంక్షేమములో ప్రభుత్వ నిర్లక్ష్యం

**బొలగాని జయరాములు**
**చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్**

**భువనగిరి,జూలై 31 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనే వెనుకబడిన చేతి వృత్తి దారుల సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించకపోవడం వారికి ఉపాది అవకాశాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు అన్నారు.

గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలో వృత్తిదారుల భవన్లో వృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశం దయ్యాల నరసింహా అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో పాల్గొని జయరాములు మాట్లాడుతూ తెలంగాణ సాధన పోరాటంలో వెనుకబడిన చేతి వృత్తి దారులంతా పెద్ద సంఖ్యలో ఉద్యమంలో పాల్గొని తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడతాయని ఎంతో ఆశతో ఉన్నారని తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడిచిన వారి బతుకుల్లో ఎలాంటి మార్పు



రాలేదని గత పాలన చేసిన ప్రభుత్వమైన యిప్పుడు పాలన చేస్తున్న ప్రభుత్వాలు అయినా వృత్తిదారులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వారి సంక్షేమాన్ని కానీ వారి ఉపాధి అవకాశాలు గాని వారి జీవితాలు మారాలనే ప్రయత్నాలు గానీ చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వృత్తిదారులంతా తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఐక్యంగా కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలపై ఆందోళన ఉధృతం చేయాల్సిన అవసరం ఉన్నదని దాని ద్వారానే వారి హక్కుల సాధించుకోవచ్చని తెలిపారు.

ఈ సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారు మాటూరు బాలరాజు చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సయ్య. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాతరాజు దశరథ,ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు దుంప సుదర్శన్, వృత్తి సంఘాల నాయకులు గాజుల ఆంజనేయులు,బత్తిని భిక్షపతి, కొక్కొండ లింగయ్య,కొండే శ్రీశైలం, చేన్న రాజేష్,మద్దె పురం బాల నరసయ్య, మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు







# బాలికల ఆత్మ రక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే చాలా అవసరం

**- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ భార్గవ్.**

**చౌటుప్పల్, జూలై 31 (వార్త వేదిక సూర్య):**
ఇటీవలి కాలంలో అమ్మాయిలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా ఆత్మరక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే చాలా అవసరమని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ భార్గవ్ గారు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటి పరిధిలోని గాంధీ పార్క్ వద్ద గల ప్రతిభ వొకేషనల్ జూనియర్ కళాశాల, శ్రీ మేధ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ఉచిత కుంగ్ ఫూ, కరాటే శిక్షణా కార్యక్రమాన్ని కుంగ్ ఫూ, కరాటే బ్లాక్ బెల్ట్ బొడ్డు పరమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఎస్ ఐ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ , ఫేస్బుక్ లలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచకూడదని తెలిపారు. విద్యార్థులు విద్యపై ఆసక్తి పెంచుకొని లక్ష్యసాధనకై కృషి చేయాలని సూచించారు. ఇలాంటి విద్యార్థుల ఆత్మరక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి ,ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, , లింగస్వామి, రాజు, నిరంజన్, బాలక్రిష్ణ , రాజేష్, జ్యోతి, రజిత, నవ్య , జ్యోతి, భాగ్యలక్ష్మి , రాణి , విద్యార్థినీ విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని రద్దు చేయాలి : బిజెపి

**నాంపల్లి, జూలై 31 (వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నాంపల్లి ఎక్సైజ్ ఆఫీస్ లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో 2620 మద్యం దుకాణాల గాను టెండర్ల లో పోటీతత్వాన్ని పెంచి సుమారు లక్ష 25 వేల టెండర్లు వేయించి 2500 కోట్లు ఆదాయం వచ్చినట్లు చూయించింది.ఈ విధంగా టెండర్ల ద్వారానే మధ్యతరగతి వారిని దోచుకుంటుందని మండిపడ్డారు.నాటి ప్రభుత్వానికి రెట్టింపు మోసంతో నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల త్రాగుడు మూడింతలు చేసే ప్రయత్నంలో ఉన్నది తెలంగాణ ఎక్సైజ్లో సమూల మార్పులు అంటూ తెలంగాణ ప్రజల ఆరోగ్యం ఫనంగా పెట్టి ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయ మార్గం ఎంచుకుని ఆ డబ్బులనే కొన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగించే విధానాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు.

నేటి నూతన ఎక్సైజ్ పాలసీలో గ్రామానికి ఒక నూతన మద్యం దుకాణం, నగరానికి ఒక నూతన పబ్ మంజూరు చేస్తాము బీర్లను స్థానికంగానే తయారు చేయిస్తా మని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.ఇప్పటికే తెలంగాణలో విచ్చలవిడి మద్యంతో ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాట



మాడుతుందని హెద్దెవ వేశారు. టెండర్లలో పోటీ తత్వాన్ని పెంచి నిరుద్యోగ మధ్యతరగతి కుటుంబాలను నిలువునా దోచుకోవటం దురదృష్టకరమని నూతన ఎక్సైజ్ విధానంలో గ్రామానికి మద్యం దుకాణాన్ని విరమించుకోవాలని ప్రభుత్వం బలవంతంగా గ్రామీణ వైన్సులు ఏర్పాటు చేస్తే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వాటిపై దాడి చేస్తామని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాము హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు, ప్రధానకార్యదర్శి పొలగోని శ్రీకాంత్, నాంపల్లి శంకర్, నాంపల్లి శివ, పొలగోని నాగరాజు, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగాసన ఎంపిక పోటీలు

**నల్లగొండ, జూలై 31 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ యోగాసభ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం 6 వ నల్గొండ జిల్లా యోగసన ఎంపిక పోటీలు పట్టణంలో హార్టఫుల్నెస్ మెడిటేషన్ సెంటర్ ఫణి విహార్లో జరిగాయి. ఇందులో జిల్లా నుండి 120 పైగా యోగసన క్రీడాకారులు పాల్గొన్నారు.

సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మరియు మాస్టర్ విభాగంలో జరిగాయి, సీనియర్ లెవెల్ క్రీడాకారులు ఆగష్టు నెలలో 7 మరియు 8 న ఆదిలాబాద్లో జరగబోయే రాష్ట్ర స్థాయి యోగ ఛాంపియన్షిప్లో పాల్గొంటారు, సబ్ జూనియర్, మరియు




సీనియర్ ప్లేయర్స్ సెప్టెంబర్లో నిర్మల్లో జరుగుతాయని రాష్ట్ర ప్రెసిడెంట్ కోట సింహంద్రీ, జనరల్ సెక్రెటరీ రాయనబోయిన శ్రీను తెలిపారు.

సబ్ జూనియర్ విభాగంలో మెడల్స్ పొందిన ప్లేయర్స్ టీ. సాయి .లిపి, వి వరలక్ష్మి, కే చిద్విలాస్య. సబ్ జూనియర్ విభాగం లో టీ ఆమన్. శ్రీహస్ రావు. కే అభిరామ్. పి సృజన్ .జూనియర్ విభాగం లో కే సిరి .చంద్రిక. సీనియర్ విభాగంలో సమీరా .పి పావని. శిరీష .సీనియర్ బాయ్స్ విభాగంలో కే సోమా శేఖర్ ,మాస్టర్ విభాగంలో చైతలి, ఇందిరా, శిరీష ,మాస్టర్ మెన్ కే వెంకట రామ రావు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బోనం నాగిరెడ్డి , మంగ దంపతులు, సీనియర్ యోగ మాస్టర్ నామిరెడ్డి సుష్మ , పీడీ మహేశ్వరీ, సునీత, శ్రీనివాసులు పాల్గొని విజేతలకి మెడల్స్,సర్టిఫికెట్స్ అందచేశారు.







# లయన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్ట్, ఐ డొనేషన్ ఆధ్వర్యంలో నేత్రదాతలకు నివాళి

**నల్లగొండ,జూలై 31 (వార్తా వేదిక సూర్య):**
2024 ఆగస్టు 1న ప్రారంభమైన నేత్రదాన కార్యక్రమం ఇప్పటివరకు 157 మంది నుంచి నేత్రాలను సేకరించి 300 మందికి కంటిచూపు అందించడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్ట్, ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు, డాక్టర్ హరినాథ్‌లు తెలిపారు. గురువారం నల్లగొండలోని లైయన్స్ భవన్లో నేత్రాలు దానం చేసిన నేత్రదాతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అదేవిధంగా నేత్రదానం గురించి ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జర్నలిస్టులను లైయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్ట్, ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్రదానం కార్యక్రమాన్ని ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా అందుకు సహకరించిన జర్నలిస్టులకు సన్మానించడం జరిగిందని ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు నేత్రదానానికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఇప్పటి వరకు 157 నేత్రదానాలు4 పార్థివదేహ దానాలు సఫలమవడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు నేత్రదానానికి సహకరించి కంటిచూపు లేని వారికి చూపును ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలని వారు కోరారు. లైయన్స్ క్లబ్ సభ్యులు ఏచూరి శైలజ, చిరునోముల చంద్రశేఖర్, డాక్టర్ దామర యాదయ్య, జర్నలిస్టులు తెలుగమళ్ల దశరథ, పేరం సుభాష్, ముచ్చర్ల విజయ్, బజరంగ్ ప్రసాద్, మేడి వినోద్, మధు, బాలరాజు, శంకర్ తదితరులున్నారు.







# ‘కింగ్‌డమ్’ వసూళ్లు అద్భుతంగా ఉన్నాయి

**- సూర్యదేవర నాగ వంశీ**



ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూసిన ‘కింగ్‌డమ్’ చిత్రం నేడు థియేటర్లలో అడుగుపెట్టింది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ నేడు(జూలై 31) విడుదలైన ‘కింగ్‌డమ్’ చిత్రం.. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ ని సొంతం చేసుకుంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ‘కింగ్‌డమ్’ సినిమా వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. “కింగ్‌డమ్ సినిమాకి వస్తున్న స్పందన పట్ల మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది. యూఎస్ ప్రీమియర్ల నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది. రాత్రి నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. చాలా మంది ఫోన్ చేసి ‘అన్నా మనం హిట్ కొట్టినం’ అని ఎమోషనల్ అవుతున్నారు. మీ అందరి ప్రేమ వల్లే ఈ విజయం సాధ్యమైంది. మీడియా సపోర్ట్ కూడా మరిచిపోలేను. నా తెలుగు ప్రజలు నా వెనుక ఎంత ఉన్నారో నిన్నటి నుంచి చూస్తున్నా. అభిమానులు సినిమా కోసం ఎంతలా మొక్కుకున్నారో, ఎంతలా సెలబ్రేట్ చేస్తున్నారో చూస్తున్నా. ఆ వెంకన్న స్వామి ఆశీస్సులు, మీ ప్రేమ వల్లే ఇదంతా సాధ్యమైంది. ఈ విజయాన్ని ప్రేక్షకుల మధ్యలో సెలబ్రేట్ చేసుకోవాలని ఉంది. తెలుగు ప్రేక్షకులతో పాటు యూఎస్ ఆడియన్స్ ని కూడా త్వరలో కలుస్తాను. గురువారం విడుదలంటే నేను మొదట భయపడ్డాను. కానీ, నాగవంశీ గారు ఈ సినిమా నమ్మి గురువారం విడుదల చేశారు. ఇప్పుడు ఆయన నమ్మకం నిజమైంది. సినిమాకి నా నటనకు ఇన్ని ప్రశంసలు రావడానికి కారణం దర్శకుడు గౌతమ్. టీజర్‌కి వాయిస్ ఓవర్ అందించిన ఎన్టీఆర్ అన్నకి, అభిమానులకు, తెలుగు ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృత్ఞతలు.” అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ.. “మేము అనుకున్నట్టుగానే సినిమాకి మంచి స్పందన వస్తోంది. రివ్యూలు కూడా పాజిటివ్ గా వచ్చాయి. ఈ మధ్య కాలంలో సాంకేతికంగా ఇంత గొప్పగా ఉన్న సినిమా ఇదేననే మాటలు వినిపిస్తుండటం సంతోషంగా ఉంది. ఒక తెలుగు సినిమాని సాంకేతికంగా హాలీవుడ్ స్థాయిలో తీశాము. థియేటర్ కి వచ్చి సినిమా చూడండి. మీరు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. విజయ్ దేవరకొండ గారి అభిమానులు కోరుకున్నట్టు ఈ సినిమాతో ఆయన హిట్ కొట్టడం చాలా ఆనందంగా ఉంది. అనిరుధ్, నవీన్ నూలి సహా అందరూ ఎంతో ఎఫర్ట్ పెట్టి సినిమా కోసం పని చేశారు. మేము మంచి కంటెంట్ ని అందించాము, దానిని ప్రేక్షకుల్లోకి తీసుకొని వెళ్ళడానికి మీడియా ఎంతో సపోర్ట్ చేసింది. సినిమా వసూళ్లు కూడా అద్భుతంగా ఉన్నాయి. మొదటి రోజే చాలా చోట్ల బిజినెస్ చేసిన దానిలో సగానికి పైగా రాబడుతోంది. మాకు మరో విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృత్ఞతలు.” అన్నారు.




# అద్భుతాల ‘మయసభ’

**- సాయి దుర్గ తేజ్**

వైవిధ్యమైన కంటెంట్‌తో ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తోన్న వన్ అండ్ ఓన్లీ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ సోనీ లివ్ నుంచి రాబోతోన్న ‘మయసభ : రైజ్ ఆఫ్ ది టైటాన్స్’ ఇప్పటికే సెన్సేషన్‌గా మారింది. వెర్సటైల్ ఫిల్మ్ మేకర్ దేవా కట్టా, కిరణ్ జయ కుమార్ దర్శకత్వంలో హిట్ మ్యాన్ అండ్ ఫ్రూడోస్ ప్రొడక్షన్స్ ఎల్.ఎల్.పి బ్యానర్స్‌పై విజయ్ కృష్ణ లింగమనేని, శ్రీహర్ష ఈ సిరీస్‌ను రూపొందించారు. ఇక ‘మయసభ’ టీజర్‌ను వదిలినప్పటి నుంచి ఈ సిరీస్ గురించి అందరూ మాట్లాడుకుంటూ ఉన్నారు. ఇక ఈ సిరీస్‌ను ఆగస్ట్ 7 నుంచి స్ట్రీమింగ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో గురువారం నాడు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో.. సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ .. ‘దేవా గారితో నాది పదేళ్ల ప్రయాణం. ‘ఆటోనగర్ సూర్య’ చూసిన వెంటనే దేవా గారికి ఫోన్ చేసి మాట్లాడాను. అప్పటి నుంచి మా ప్రయాణం మొదలైంది. అలా ఆ జర్నీ నుంచి ‘రిపబ్లిక్’ వచ్చింది. ‘రిపబ్లిక్’ టైంలో జరిగిన ఘటనలో నాకు ఎప్పుడూ అండగా నిలిచారు. ఇప్పుడు ఇలా మళ్లీ దేవా కట్టా గారి కోసం ఇలా ఈవెంట్‌కు రావడం ఆనందంగా ఉంది. ఓ మూడు పార్టులకు సరిపడా కథను రాశాను అని దేవా కట్టా గారు ‘మయసభ’ గురించి గతంలోనే ఎప్పుడో చెప్పారు. ఆది, చైతన్య నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. 30 వెడ్స్ 21 చూసి మా అమ్మ నన్ను పెళ్లి గురించి అడుగుతూ ఉండేవారు. అలా నా లైఫ్‌లో చైతన్య విలన్‌లా మారిపోయాడు. ‘రిపబ్లిక్’ టైంలో సాయి కుమార్ నాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. ‘మయసభ’ ఈవెంట్‌కు రావడం ఆనందంగా ఉంది. ఈ సిరీస్ అద్భుతాలు సృష్టించాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు. దేవా కట్టా మాట్లాడుతూ .. ‘మా కోసం వచ్చిన మా డియర్ బ్రదర్ తేజ్‌కు థాంక్స్. ‘మయసభ’ అనేది అందమైన ఊహ. ఇద్దరు ప్రాణ స్నేహితుల ప్రయాణమే ఈ కథ. పరిస్థితుల వల్ల వారిద్దరి మధ్య ఏర్పడిన దూరం ఏంటి అనే కాన్సెప్ట్‌తో తీశాం. ఈ కాన్సెప్ట్ నాకు చిన్నప్పటి నుంచీ మెదడులో కదులుతూనే ఉండేది. అయితే శ్రీ హర్ష అనే వ్యక్తి నా వద్దకు వచ్చి ఏపీ రాజకీయాల గురించి మాట్లాడారు. అప్పుడు మొదలైందే ఈ ‘మయసభ’. ముందుగా మూడు పార్టులుగా సినిమాకు సంబంధించిన కథ రాశాను. అయితే సినిమాగా తీయడం అంటే మామూలు విషయం కాదు. ఆ తరువాత ఇదే కథను ఓ సిరీస్‌లా ఓ సీజన్‌ను రాసుకున్నాను. ‘మయసభ’ ఇక్కడి వరకు రావడానికి చాలా టైం పట్టింది. ధనీష్‌ను కలిసిన తరువాతే ‘మయసభ’కు ఈ లుక్ వచ్చింది. స్కామ్, మహారాణి వంటి ఎన్నో సెన్సేషనల్ సిరీస్‌లను సోనీ లివ్ అందించింది. సోనీ నుంచి అద్భుతమైన కథలు వచ్చాయి. వారి వద్దకు ఏదో ఒక ప్రాజెక్ట్ కోసం వెళ్లాను. అప్పుడు ధనీష్ కలిశారు. ఆయనకు ‘మయసభ’ పాయింట్ చెప్పాను. ఆయనకు అద్భుతంగా నచ్చేసింది. ఆయన వల్లే ఈ ప్రాజెక్ట్ జనాల్లోకి వెళ్లింది. కిరణ్ నాతో ఎన్నో ఎళ్ల నుంచి ప్రయాణిస్తున్నారు. బాహుబలి, రిపబ్లిక్ టైంలోనూ ఆయన నాకు రైటింగ్ టైంలో తోడు నిలిచారు. విజయ్ నాకు ఎప్పుడూ సపోర్ట్ ఇస్తూనే ఉంటారు. విజయ్ వల్లే ‘ప్రస్థానం’ వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌కి కూడా విజయ్ బ్యాక్ బోన్‌లా నిలిచారు. ఆది నటన అంటే నాకు చాలా ఇష్టం. హీరో, విలన్, ఏ పాత్ర అయినా కూడా అద్భుతంగా నటించేస్తారు. ఈ కథ అనుకున్న వెంటనే నాకు ఆది గుర్తుకు వచ్చారు. ఆదిని మ్యాచ్ చేసేందుకు చైతన్య కష్టపడ్డారు. ఈ ప్రాజెక్ట్ కోసం 264 మందిని తీసుకున్నాం. దివ్యా గారు అద్భుతంగా నటించారు. ఈ ప్రాజెక్టుని జ్ఞాన శేఖర్‌తో స్టార్ట్ చేశాం. ఆ తరువాత సురేష్ ఈ ప్రాజెక్ట్‌ని అద్భుతంగా మలిచారు. ప్రొడక్షన్ డిజైనర్ కామేష్, తిరుమలకు థాంక్స్. కేఎల్ ప్రవీణ్ ఎడిటింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మొత్తం అయ్యాక కిరీటం పెట్టినట్టుగా.. శక్తి తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేశారు. ఆగస్ట్ 7 నుంచి ‘మయసభ’ అందరి ముందుకు రానుంది. ‘మయసభ’ అందరి ఆస్తిలా మారిపోతోంది’ అని అన్నారు.



# ‘వార్ 2’ నుంచి రొమాంటిక్ సింగిల్

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన ‘వార్ 2’ నుంచి మొదటి ట్రాక్ విడుదల అయింది. సూపర్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, కియారా అద్వానీలపై తీసిన ఈ రొమాంటిక్ పాట ‘ ఊపిరి ఊయలలాగా’ ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. “బ్రహ్మాస్త్ర”లోని బ్లాక్‌బస్టర్ పాట ‘కేసరియా’ పాటని కంపోజ్ చేసిన టీం ఈ రొమాంటిక్ సాంగ్ రూపొందించారు. హిందీలో ఈ పాటకు ప్రీతమ్ బాణీ, అమితాబ్ భట్టాచార్య లిరిక్స్, అరిజిత్ సింగ్ గాత్రాన్ని అందించారు. ఇక తెలుగులో ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించారు. తెలుగులో ఈ పాటను శాశ్వత్ సింగ్, నిఖితా గాంధీ ఆలపించారు. హృతిక్, కియారా కెమిస్ట్రీ, పాటను తెరకెక్కించిన విధానం, లోకేషన్స్ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి.

కియారా పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన ఈ పాట అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఆదిత్య చోప్రా నిర్మించిన “వార్ 2” ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానుంది.

# రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా రూపొందుతున్న ‘చేతబడి’



శ్రీ శారద రమణా క్రియేషన్స్ బ్యానర్ పై నంద కిషోర్ నిర్మాణంలో నూతన దర్శకుడు సూర్యాస్ రూపొందిస్తున్న చిత్రం చేతబడి రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ కథను గురించి తెలియజేస్తూ దర్శకుడు సూర్యాస్ మాట్లాడుతూ..” చేతబడి అనేది 16 వ శతాబ్దంలో మన ఇండియాలో పుట్టిన ఒక కల. రెండు దేశాలు కొట్టుకోవాలన్న రెండు దేశాలు కలవాలన్న.. ఒక బలం బలగంతో ఉండాలి. కానీ ఒక ఈవిల్ ఎనర్జీతో మనిషిని కలవకుండా అతన్ని చంపే విద్యే చేతబడి. అది ఎంత భయంకరంగా ఉంటుందో ఇప్పటికే చాలా సినిమాల్లో చూపించారు. ఇందులో చాలా విభిన్నంగా చూపిస్తున్నాం. మన బాడీలో ప్రతిదానికి ఒక ప్రాణం ఉంటుంది. జుట్టుకు కూడా ఒక ప్రాణం ఉంటుంది. ఆ వెంట్రుకల ఆధారంగానే ఈ సినిమా ఆధారపడి ఉంటుంది. 1953 గిరిడ అనే గ్రామంలో రియల్ గా జరిగిన యదార్థ సంఘటనను ఆధారంగా చేసుకుని ఈ కథను సిద్ధం చేశారు. సీలేరు అనే గ్రామంలో 200 సంవత్సరాల క్రితం వెదురు బొంగులు చాలా థిక్ గా ఉంటాయి. వర్షం పడినా అవి నెలలోకి దిగవు. అలాంటి మట్టిలో బతికున్న నల్లకోడిని పెట్టి అమావాస్య రోజు బాణామతి చేస్తే ఎలా ఉంటుంది అనేది ఇందులో చూపించబోతున్నాం” అని చెప్పారు.

## స్పోర్ట్స్ | SPORTS

# ప్రో కబడ్డీ లీగ్‌కు రంగం సిద్ధం




ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో కబ్బడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు.. ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

# ఐదో టెస్టు నుంచి బుమ్రా ఔట్



ఇంగ్లాండ్‌తో జరగబోతున్న కీలకమైన ఐదో టెస్టుకు ముందు బూమ్రా వార్త టీమ్ ఇండియాను కలవరపెడుతోంది. ఓవల్ వేదికగా జరగనున్న ఈ చివరి మ్యాచ్?కు టీమ్ ఇండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. బుమ్రా స్థానంలో ఆకాశ్ దీప్?కు ప్లేయింగ్ ఎలెవన్?లో చోటు దక్కే ఛాన్స్?లు ఉన్నాయని పేర్కొన్నాయి.జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ వైద్య బృందం సలహా ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే వెన్ను గాయం తిరగబెట్టకుండా ఉండడం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో యార్కర్ స్పెషలిస్ట్ ఐదో టెస్టుకు దూరం కానున్నట్లు సమాచారం.అంతకుముందు టీమ్ ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టు కూర్పుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐదో టెస్టులో జట్టు కూర్పుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నాడు. బుమ్రాతో సహా అందరూ బౌలర్లు ఫిట్?గా ఉన్నారని పేర్కొన్నాడు. చివరి టెస్టులో బుమ్రా ఆడతాడా? లేదా అనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఆఖరి మ్యాచ్?లో ఎవరు ఆడినా దేశం కోసమేనని అభిప్రాయపడ్డాడు. అంతలోనే బుమ్రా ఐదో టెస్టుకు దూరం కానున్నాడనే వార్తలు టీమ్ ఇండియా ఫ్యాన్స్ ను ఒకింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.కాగా, ఇంగ్లాండ్?తో ఐదు టెస్టుల సిరీస్?లో బుమ్రా అన్ని మ్యాచ్?లు ఆడడని బీసీసీఐ ముందుగానే ప్రకటించింది. లీడ్స్, ట్రాఫోర్డ్, మాంచెస్టర్?లో జరిగిన టెస్టులు ఆడిన బుమ్రా, ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టుకు దూరంగా ఉన్నాడు. ఆ టెస్టులో బుమ్రా స్థానంలో దిగిన ఆకాశ్ దీప్ అదరగొట్టాడు. ఏకంగా 10 వికెట్లు తీసి కూల్చి ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించడంతో పాటు టీమ్ ఇండియా గెలుపులో కీలక పాత్ర వహించాడు. ఇప్పుడు ఆఖరి టెస్టులో బుమ్రాలో ప్లేస్?లో ఆకాశ్ దీప్ జట్టులో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.బుమ్రా నాలుగో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 33 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఒకే ఇన్నింగ్స్?లో ఇన్ని ఓవర్లు అతడు బౌలింగ్ వేయడం ఇదే తొలిసారి. 33 ఓవర్లలో 103 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో 100కి పైగా పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

# లేని నిబంధనలు అమలు చేస్తున్నారు

**పిచ్ క్యూరేటర్‌పై గిల్ విమర్శలు**

ద ఓవల్ పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ పై భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభమాన్ గిల్ ఫైరయ్యాడు. ఈ టూర్ లో నాలుగు టెస్టులు ఆడినప్పటికీ, ఫోర్టిస్ లా వేరే ఇతర మైదాన క్యూరేటర్ ప్రవర్తించ లేదని పేర్కొన్నాడు. మంగళవారం పిచ్ ను పరిశీలిస్తున్న భారత బృందం దగ్గరికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలని వేసుకున్నట్లయితే పిచ్ పాడయ్యే అవకాశం ఉంటుందని, తాము మాత్రం రబ్బర్ స్పైక్స్ లేదా బేర్ ఫూట్ తోనే ఉన్నామని, ఫోర్టిస్ ఇలా ఎందుకు చెప్పాడో అర్థం కాలేదని తెలిపాడు. అలాగే ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల వేదికల క్యూరేటర్లు ఇలా ప్రవర్తించ లేదని గుర్తు చేశాడు. ఇక తొలి రెండు టెస్టుల వరకు సాఫీగా నడిచిన ఈ సిరీస్ ను మూడో టెస్టు నుంచి కాస్త ఉద్రిక్తంగా నడిచింది. ముఖ్యంగా రెండో





సూచించాడు. అలాగే గ్రౌండ్ మధ్యలోకి కూలింగ్ బాక్స్ తీసుకు రావద్దని కాస్త రూడ్ గా ప్రవర్తించాడు. దీంతో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, ఫోర్టిస్ మధ్య వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. తామెప్పటి నుంచే క్రికెట్ ఆడతున్నామని, రూల్స్ విషయం తమకు చెప్పవద్దని గంభీర్ కాస్త ఘాటూగా బదులిచ్చాడు. దీనికి సంబంధించిన ఫూటేజీ సోషల్ మీడియాలో వైరలైంది. మాజీ క్రికెటర్లతో సహా,క్రికెట్ అభిమానులు ఈ సంఘటనపై షాకయ్యారు. గతంలో ఏ పిచ్ క్యూరెటర్ కూడా ఈ విధంగా ప్రవర్తించాలేదని మండి పడుతున్నారు. ఇక తాజాగా ఈ ఘటనపై గిల్ మాట్లాడుతూ.. తనకు తెలిసినంత వరకు పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలనే రూల్ లేదని పేర్కొన్నాడు. తాము మాములు షూలను మాత్రమే ధరించామని, ఫోర్టిస్ ఇలా చెప్పడం సరికాదని వ్యాఖ్యానించాడు. స్పైక్స్ ఉన్న షూలను ఇన్నింగ్స్ లో ఆట చివర్లో ఇంగ్లాండ్ ఓపెనర్లు బ్యాటింగ్ చేయడానికి రావడానికి తాత్సారం చేయడం, పదే పదే సమయం వృథా చేయడంతో గిల్ ఫైరయ్యాడు. ఆ తర్వాత భారత బ్యాటింగ్ సమయంలోనూ ఇంగ్లాండ్ ఆటగాళ్లు స్లెడ్జింగ్ కు దిగారు. ఇక నాలుగో టెస్టు మాండేటరీ అవర్ తర్వాత మ్యాచ్ ముగిద్దామని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రతిపాదించగా, భారత ఆటగాళ్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తిరస్కరించారు. దీంతో ఇది కూడా వివాదానికి దారితీసింది. మొత్తానికి గత రెండు టెస్టుల నుంచి సిరీస్ హాట్ హాట్ గా సాగుతోంది. తాజాగా దీనికి తోడు పిచ్ క్యూరెటర్ వివాదం అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యింది. ఇక పిచ్ వివాదంపై స్పందించేందుకు బెన్ స్టోక్స్ నిరాకరించడం కొసమెరుపు. తనకు అసలు ఈ ఇష్యూ గురించి తెలియదని, తను అక్కడ లేనని మాట దాటేశాడు.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**